కథ అడ్డంతిరిగింది!

కుమారి. సామవేదుల గతరణి

సునీల్ దూరం నుంచి ప్రీతిని చూసాడు.

వయ్యారంగా నడుస్తూ వస్తున్నది ప్రీతి. వినయంగా తలవంచుకొని వస్తోంది. అందంగా వుంటుందామె. బాగా డబ్బున్నదే. ఆమె కాలేజీకి వచ్చిన మొదటి రోజు అమ్మాయిలంతా ఆమె చుట్టూ చేరిపోయారు.

అబ్బాయిలు "కాలేజి బ్యూటీ" అనుకున్నారామెని చూసి.

ప్రీతి అమ్మాయిలతో ఎంత సన్నిహితంగా వుంటుందో అబ్బాయిలకి అంత దూరంగానూ వుంటుంది. ఏ అబ్బాయితోను ఒక్కసారైనా మాట్లాడి ఎరుగదు. కుర్రాళ్ళున్న ప్రాంతాలకి వంద గజాల దూరంలో వుంటుంది ప్రీతి.

"డబ్బున్నది కదూ పొగరు" అంటారు కొందరు.

"బాగా చదువుతాననిఅహంకారంకాబోలు"

"తనలాంటి అందగత్తె ఎక్కడా లేదన్న గర్వం వుందేమో కనీసం మగాళ్ళతో మాట్లాడనైనా మాట్లాడదు" ఇవి అబ్బాయిలు ప్రీతి పట్ల చేస్తున్న కామెంట్లు. పైకి అలావున్నా లోలోపల మాత్రం ఆమె ఒక్కసారి మాట్లాడితే చాలు తమ జన్మ ధన్యత చెందుతుందని భావిస్తూ వుంటారు.

ఆఖరికి అబ్బాయిల్లో ఓ రాజీ కుదిరింది. అంతా కలిసి సెకెండ్ బికామ్ చదువుతున్న సునీల్‌ని కలిశారు.

"ఆ ప్రీతి పొగరు అణచగల శక్తి మీకు తప్పిస్తే మరెవ్వరికీ లేదు గురువుగారూ!" అనేశారు.

ఇక్కడ సునీల్ గురించి కొంత చెప్పాలి.

సునీల్ లక్షాధికారి. రెండు జేబుల్నిండా నోట్లు, ఓ ఫియట్ కారు, కారులో ఓ గర్ల్. ఇది అతని లైఫ్. తన కంటికి నచ్చిన ఆడపిల్లని ఓ చూపు చూడందే నిద్రపోడతను. కాలేజీలో చాలా మంది అమ్మాయిలు అతని మాయలో పడ్డారు. అతనంటే అమ్మాయిలకి ఓ విధమైన టెర్రర్ వుందని చెప్పొచ్చు. లోలోపల అతనంటే కసి, పగ, ద్వేషం లాంటి భావాలున్న అమ్మాయిలు ఆ కాలేజీలో చాలామంది వున్నారు.

అబ్బాయిలందరికీ ప్రీతి ఓ కొరకరాని కొయ్యలా తయారయేసరికి ఆ అమ్మాయిమీద జెలసీ లాంటిది పుట్టింది. దీని రోగం ఆ సునీల్‌గాడే కుదర్చాలి" అనుకొని అతనికి ఆమె గురించి చెప్పారు.

సునీల్‌కి భగవంతుడు ఇచ్చిన వరం అందం. ఆ అందంతో ప్రీతిని వల్లో వేసుకొంటానన్నాడు.

పెదవి విరిచారంతా.

"నథింగ్ బ్రదర్! మన నరేన్‌గాడు అందగాడేనా పైగా బాలసుబ్రహ్మణ్యాన్ని మరిపించే మధురమైన గొంతు వుందా? తన అందంతో ఆ అమ్మాయిలి తిప్పుకోవాలని చూసాడు. ఆ ప్లాన్ ఫెయిల్. పోనీ ఆర్ట్ ద్వారా ఆమెకి దగ్గరవాలని చూసాడు. గొంతు పోయేలా లీజర్ పీరియడ్‌లో పాడాడు. క్లాసులో అడపిల్లలంతా వాడిని ఆకాశానికిఎత్తేశారు. ఆ ప్రీతి కూర్చున్న సీటులోంచి లేచి రాలేదు. పాపం వాడు అవమానాన్ని భరించలేక కాలేజీకి వారం రోజులు రావటం మానేశాడు"

వాళ్ళు చెప్తున్నవి వింటూ తల ఆడిస్తున్న సునీల్ దూరం నుంచి వస్తున్న ప్రీతిని చూశాడు.

అందంగా వుంది. నీలం రంగు షిఫాన్ జార్జెట్ సారీ అదే రంగు బ్లౌజ్ వేసింది. చెవులకు రింగులే వున్నాయి. మెడలో సన్నటి గోల్డ్ చైన్. ఓ చేతికి నీలం గాజులు. మరో చేతికి రిస్ట్‌వాచీ. సాధారణంగావున్నా సౌందర్య దీప్తితో సునీల్ కళ్ళని చెదరగొట్టేసింది.

"ప్రీతి చేత ఐ లవ్‌యూ సునీల్ అన్పిస్తాను. పందెం ఎంత?" కళ్ళెగరేస్తూ ప్రశ్నించాడు.

మూడు వేలు. అయితే వట్టి "ఐ లవ్‌యూ అన్పిస్తే చాలదు" అన్నారంతా ఏకకంఠాన.

"మరీ" అర్థం కానట్లు చూసాడు సునీల్.

"ఆ అమ్మాయి నీతో సినిమాలకి, షికార్లకి తిరగాలి. నీవే తన లోకం అనుకోవాలి నిన్నే భర్తగా పూజించాలి. లాస్ట్ సీనులో నీ నిజ స్వరూపం తెలియాలి. ప్రీతి....ప్రీతి నీ కాళ్ళు పట్టుకొని తాళి భిక్షాందేహి అనాలి. అప్పుడు నువ్వు గెల్చినట్లు భావించి పందెం డబ్బు నీకిస్తాం"

సునీల్ క్షణం మౌనంగా వుండిపోయాడు. ఆ క్షణం అతను ఆలోచించాడు. ప్రీతిని తను ఓడించగలడా? అని. అహం దెబ్బ తింది. దాన్ని దాని తల్లో జేజమ్మని ఓడించి తీరుతాడు.

"ఓకే మైడియర్ ఫ్రెండ్స్" అతను అందర్నీ గర్వంగా చూసాడు. మీరు అన్నట్లు ప్రీతి తాళి భిక్షాందేహీ అనేలా చేస్తాను"

తనవల్ల బాగా దెబ్బలుతిన్నాడతను అవిగానీ బాగా నొప్పిచేశాయా — అందుకే రాలేకపోతున్నాడా? ప్రీతి కాలేజీలో ఎవరినైనా అతన్ని గురించి అడగాలని అనుకుంది. అంతలోకే ఆ ప్రయత్నాన్ని మానుకొంది ఇన్నాళ్ళయి చదువుతున్నా ఏనాడూ ఏఅబ్బాయిని గురించి అడగలేదు



"ఒక వేళ కథ అడ్డం తిరిగితే?"

ఎర్రగా చూసాడతను.

"డామిట్! నేను నడిపే కథ నేనెలా తిప్పితే అలా తిరగాలి గాని అడ్డంగా, నిలువుగా కాదు"

"కీడెంచి మేలెంచమన్నారు పెద్దలు. ఒక వేళ అడ్డం తిరిగితే?" అన్నాడో ఫ్రెండ్.

సునీల్ క్లాస్‌లోపలికి వెళ్తున్న ప్రీతిని చూసాడోసారి-

నల్లటి జడ పాము కుబుసంలా వుంది. ఆమె అందమైన నడకకు లయగా వూగుతోంది.

"మీరనుకున్నట్లు కథ అడ్డం తిరిగితే నా జీవితం ప్రీతికే అంకితం చేస్తాను" అతనా మాట అనేసి, తన క్లాసులోకి నడిచాడు.

ఆకాశానికో దవడ, భూమికో దవడ తెరిచేశారు మిత్రబృందం.

* * *

సునీల్ లోతుగా ఆలోచించాడు. ఏ కోణంలోంచి అయితే ప్రీతి ప్రేమాను రాగాలు లభిస్తాయా అని కాలేజీలో నరేన్ వగైరా వాళ్ళు వుపయోగించిన పద్ధతులు వుపయోగించ కూడదని అనుకొన్నాడు. కొత్తపద్ధతి కావాలి.

బాగా ఆలోచించి ఓ పద్ధతి పెట్టుకున్నాడు. ఆ పద్ధతిని నడిపించాలనుకున్నాడు. ఆ రోజు కాలేజి వదిలాక ప్రీతి ఇంటిదారి పట్టింది.

ఆమె ఇంటికి వెళ్లాలంటే జనసంచారం లేని ఓ నిర్జనమైన సందులోంచి వెళ్ళాలి. ఆ రోజు ప్రాక్టికల్స్ అవటంతో కొంచెం ఆలస్యమయిపోయింది. ఆ సందు దగ్గరికి వచ్చేసరికి చీకటి పడిపోయింది.

అంతకు ముందే సునీల్ కొందరు రౌడీలని ఆ సందు మొదట్లో వుంచాడు. అది అతని ప్లానులో మొదటిది. ప్రీతి రాగానే ఆ రౌడీలు ఆమెని అల్లరి పెడ్తుండాలి. ఆమె అరుస్తుండగా తను హీరోలా వచ్చి, వాళ్ళని తన్ని, తను నాల్గు తిని ఆమెని కాపాడాలి.

అలాగే జరిగింది.

అయితే ఆ రౌడీలు కిరాయి వెధవలు. డబ్బు తీసుకుని పని చేస్తారు. సునీల్ వాళ్ళకి ముందుగానే హెచ్చరించాడు.

"అరేయ్! నా కసలే ఫైటింగ్ చాతకాదు. నేను మిమ్మల్ని గట్టిగా కొడ్తాను. మీరు నన్ను లైటుగా కొట్టండి" అని. కానీఅది అటునుంచి ఇటు తిరగబడిపోయింది. పాపం వాళ్ళుకొట్టాలని కొట్టకపోయినా సునీల్‌ని కొట్టేశాడు. ఎలాగైతేనేం అతను సమయానికి దేవుడిలా వచ్చి ప్రీతిని కాపాడాడు.

ఈ మాట ఆమె అంది కూడా. "మీరు గాని సమయానికి వచ్చి నన్ను కాపాడకపోతే నా జీవితానికి ముగింపు ఈ రోజే" అని.

అతనికి కళ్ళన్నీ ఓ మూలపోసి విరగొట్టినట్లు వళ్ళంతా నొప్పిగావుంది. పైకి మాత్రం యాక్షన్ నెంబర్ టూ ప్రవేశపెట్టటానికి గంభీరంగా మారిపోయాడు.

"ఇందుతో నా గొప్పేముంది-ఇలా వస్తుండగా ఆ వెధవలు మిమ్మల్ని అల్లరి పెడుతుండటం చూసి రక్షించాను. జాగ్రత్తగా వెళ్ళండి. నేను వెళ్తాను" అతను అలాచెప్పి వెళ్ళబోతుంటే ఆమె పిలిచింది.

"ఏమండీ!"

వెనక్కి తిరిగి చూసాడేగాని 'ఎందుకు పిలిచారు' అని ప్రశ్నించలేదు.

"నన్ను ఒంటరిగా వదిలేసి వెళితే, ఆ పారిపోయిన రౌడీ వెధవలు మళ్ళీ రాగలరు" ప్రీతి భయంగా చూసింది.

"అయితే ఏం చెయ్యమంటారు?" అతని ప్రశ్న అమాయకంగావుంది.

"ప్లీజ్-ఇలా అడుగుతున్నానని మరోలా అపార్థం చేసుకోవద్దు. నన్ను మా ఇంటిదాకా డ్రాప్ చేసారంటే" అభ్యర్థనగా చూసిందామె.

"ఓ-"సునీల్ ఆందంగా నవ్వాడు. "సారీ! నాకా ఆలోచనేరాలేదు. పదండి-" అని ముందుకు నడిచాడు.

ప్రీతి అతని ప్రక్కగా నడకసాగించింది. సునీల్ మనసు నవ్వుకొంటోంది.

అప్పుడే ప్రీతి మనసు తనమీదకి మళ్ళుతున్నదని, ఆ మాటల్నిబట్టి చూపుల్నిబట్టి అర్థం చేసుకొన్నాడు.

* * *

ఆ మాట్నాడు ప్రీతి అతనికోసం కాలేజీ అంతా వెతికింది. అతను మాత్రం రౌడీల చేత తిన్న తన్నులకి కాపడాలు, మర్దనాలు, వగైరా చేయించుకొని, కీళ్ళు కాళ్లు బాగా ఆడాక నాలుగురోజుల తర్వాత కాలేజికి వచ్చాడు.

ప్రీతి ఓ చెట్టుకిందకూర్చొని సునీల్ గురించే తలపోస్తున్నది. అతను కాలేజీకి రాకపోవటానికి కారణం వూహిస్తోందామె మనసు.

తనవల్ల బాగా దెబ్బలుతిన్నాడతను. అవి గాని బాగా నొప్పిచేశాయా-అందుకే రాలేకపోతున్నాడా? ప్రీతి కాలేజీలో ఎవరినైనా అతన్ని గురించి అడగాలని అనుకుంది. అంతలోకే ఆ ప్రయత్నాన్ని మానుకొంది. ఇన్నాళ్ళయి చదువుతున్నా తను ఏనాడూ ఏ అబ్బాయిని గురించి ప్రశ్నించలేదు. ఈ సునీల్ గురించి అడిగితే-

అవునూ ఏ అబ్బాయిని గురించి ఆలోచించని నువ్వు ఈ సునీల్ గురించి ఎందుకంతలా ఆలోచిస్తున్నావ్? అంతరాత్మ ప్రశ్నకి పట్టు బడ్డబ్బయిందామెస్థితి.

ఏమో నాకేంతెల్సు-అప్పటికి తప్పించుకొంది.

అంతలో-

"హలో కిషోర్!" అని ఆమెకి కొద్ది దూరంలో సునీల్ గొంతు విన్పించింది.

చురుగ్గా చూసింది ప్రీతి.

"ఏరా! ఈ నాలుగురోజులు రాలేదేం?" కిషోర్ అడుగుతున్నాడు.

"ఒంట్లో బాగోలేదురా-" సునీల్ ఆమాత్రం చెప్పి యధాలాపంగా చూసినట్లు ప్రీతిని చూసి, చిన్నగా నవ్వి, కిషోర్‌తోకల్సి క్లాసుకి వెళ్ళిపోయాడు.

ఆమెకి ఏడుపొచ్చినంత పనయింది.

ఈ మహాత్ముడికోసం గంటనుంచి చెట్ట దగ్గర చీమలచేత కరుపులుతింటూ పడివుంటే ఓసారి నవ్వేసి వెళ్ళిపోతాడా? ఛ! ఛ! హృదయంలేని మనిషి-ప్రీతి వుసూరుమంటూ క్లాసులోకివచ్చి పడింది.

* * *

ఆ సాయంత్రం కాలేజీగేటుముందు సునీల్ కోసం కాపుకాసింది ప్రీతి.

సునీల్ బుక్స్ పొందిగ్గా పట్టుకొని పదహారణాల బుద్ధిమంతుడిలా వస్తున్నాడు.

"హలో-గుర్తున్నానా?"ఆమె పలకరింపులో నిష్ఠూరంవుంది.

"మీరా-బావున్నారా?" సునీల్ అమాయకంగా ప్రశ్నించాడు. ఇదరూకలిసి నడుస్తున్నారు. అతను ఆ మాట అడిగేసి మాతిబిగించేసాడు. ప్రీతి మాట్లాడుతున్నది.

"టీ తీసుకొందాం వస్తారా?" అంది.

"అమ్మో" సునీల్ భయంగా గుండెలమీద చెయ్యి వేసుకొన్నాడు. "ఎవరైనా చూస్తే-".

ప్రీతి అసహనంగా చూసింది.

"మీరు ఆడపిల్లయి పుట్టాల్సింది. నా ఖర్మకాలి మగాడైపుట్టారు" విసుక్కొందామె. మరీ ఇంత అమాయకత్వమా అనుకొంది.

సునీల్ రోషంగాచూసి "పదండి వెళదాం" అన్నాడు.

హోటల్‌లో జరిగిన చిన్న సంఘటన సునీల్‌కి ప్లాన్‌నెంబరు త్రీ అమలు పరిచేలా చేసింది.

గాడిద కొడుకు

జనంతో క్రిక్కిరిసివున్న సిటీబస్ ఓ స్టాప్‌లో ఆగింది. కండక్టర్ జనం మధ్యనించి చొచ్చుకుపోతూ టికెట్లు ఇవ్వసాగాడు. అతను టికెట్లు ఇవ్వడం పూర్తయితేగాని బస్ కదలదు.

ఇంతలో సహనం కోల్పోయిన వాళ్ళెవరో వెనుకనించి బెల్ కొట్టారు.

"ఎవర్రా బెల్ కొట్టిన గాడిద కొడుకు..!" కోపంగా అరిచాడు కండక్టర్.

"నేనే దాదీ...." తక్కున వెనుకనించి జవాబు వచ్చింది.

—జి. పి. దారి (హైద్రాబాద్)

మాటాం —నేరెళ్ళ కృష్ణమూర్తి



జామ్

కొత్త పెళ్ళికొడుకు ట్రాఫిక్ కానిస్టేబుల్ కనకయ్య పండక్కి అత్తారింటికి వెళ్ళాడు. అత్తగారు హడావిడిగా రకరకాల కూరలు పచ్చళ్ళు, పిండి వంటలు-అన్నీ వడ్డించేసి అల్లుణ్ణి విలవమని కూతురికి కబురు చేసింది.

"అన్నీ ఒక్కసారే అలా వడ్డించేయకమ్మా ఒకదాని తర్వాత మరొకటివడ్డించు. లేకపోతే అన్నీ జామ్ అయిపోతాయంటా రాయన" అంది కూతురు

—ప్రశిర (హైద్రాబాద్)

కాఫీ త్రాగటం పూర్తయాక ప్రీతి లేచి నిల్చుంచి. ముందు కూర్చొనేటప్పుడు ఆమె చీర కుర్చీ కోడుకింద పడిపోయింది. అది గమనించలేదామె. కాఫీతాగేసాక సునీల్ ముందు లేచాడు. అమెలేచి రాబోతుంటే చీర కుర్చీ కిందనుంచి రాలేదు, విసురుగాలాగింది. అలా విసురుగాలాగి నడిచేసరికి కిందనున్న తడిలో ఆమెకాలు జారింది. కిందపడవలసిందే సునీల్ చప్పున పట్టుకున్నాడు.

ఇక్కడ మాత్రం ఓ చిన్న బలహీనత సునీల్ మనసుని పట్టేసింది. ప్రీతి అతని రెండు చేతుల్లో. అతని చేతులు ఆమె నడుం చుట్టూ అతని హృదయానికి దగ్గరగా ఆమె ఆమె మెత్తని యెద....

సునీల్‌కి వింత అనుభూతి కల్గింది ఎందరో అమ్మాయిల్ని ఇంకా దగరగా హత్తుకొన్నాడు. వాళ్ళని పట్టుకొన్నప్పుడు కలగని వింత ఆనందం ప్రీతి తగిలీ తగలకుండానే కలుగజేస్తూంటే అతను ఏదో మైకం కమ్మినట్లు అయిపోయాడు.

"సునీల్" ప్రీతి మెకంగా పిలిచింది.

"ప్రీతీ" అతని చేతులు ఆమె నడుం చుట్టు బిగుసుకొంటున్నాయి. ఆమెనిదగ్గరగా తీసుకోబోతుంటే ఎవరో కస్టమర్స్ లోపలికి అడుగు పెట్టారు.

చప్పున ఆమెని వదిలేసాడు.

* * *

ప్రీతి, సునీల్ సినిమాలకి, షికార్లకి తెగ తిరుగుతున్నారని కాలేజీ అంతా తెల్సిపోయింది.

నరేన్ సునీల్‌కి సలాం చేశాడు.

"బ్రదర్! ఈ ప్రపంచంలో నీకు అందని ఆడది లేదని నిరూపించావు. నీకివ్వాల్సిన మూడువేలు ఈ సాయంత్రమే అందజేస్తాం" అన్నాడతను.

"నో. ఇప్పుడు కాదు ఈ సాయంత్రం ప్రీతి హాస్టల్‌కు వస్తుంది అప్పుడు" సునీల్ గర్వంగా కాలర్ ఎగరేసాడు.

"అది రాగానే ఈ శుభలేఖ చూపిస్తాను" అతను అందమైన వెడ్డింగ్ కార్డు చూపించాడు.

అందులో సునీతకి, సునీల్‌కి వివాహమని వుంది.

"ఈ శుభలేఖ చూడగానే ప్రీతి ముఖం అప్పడంలా మాడిపోతుంది. ఏడుపు ఆగం భిస్తుంది. సునీల్ నా బ్రతుకేం కాను నన్నెందుకిలా వంచించావు నన్ను ప్రేమించానని, పెళ్ళాడుతానని—" సునీల్ పగలబడి నవ్వాడు

మిత్రులంతా కడుపులు చేత్తోపట్టుకు నవ్వుతున్నారు.

"అలా ఏడుస్తూ నా కాళ్ళు పట్టుకొంటుంది. తన్ని పెళ్ళిచేసుకోమని దీనాతిదీనంగా అరిస్తుంది. అలాంటప్పుడు మీ చేతుల్లో కెమెరా క్లిక్‌మనాలి మీ దగ్గరున్న టేప్‌రికార్డ్‌లో దానిమాటలు టేప్‌కావాలి. రేపు వుదయం ప్రతీస్టూడెంట్‌కి ఆ ఫొటోలు పంచబడతాయి. ఆ మాటలు వినిపించబడతాయి ప్రీతి అహంకారం అణిగిపోతుంది. దాని హృదయం శూన్యం నన్ను పిచ్చిగా ఆరాధిస్తున్న ప్రీతి నేను చేసిన అవమానానికి గుండెపగిలి చావాలి. నాకోసం అది కుమిలికుమిలి ఏడవాలి. మరో పురుషుడ్ని ప్రేమించలేకా తను ప్రేమించిన వాణ్ణి పొందలేకా పిచ్చిదికావాలి.

ఆడదానికి అంత అహంభావమా—దానికి తెలీదు కాబోలు భగవంతుడు ఆడదాన్ని మగాడి విలాసవస్తువుగా సృష్టించాడని. ఇప్పుడు.... ఇప్పుడు నిజం తెల్సుకొంటుంది". సునీల్ కళ్లు వికృతంగా నవ్వాయి.

* * *

ఆ సాయంత్రం—

ప్రీతి వనకన్యలా తయారై హాస్టల్‌కి వచ్చింది. ఆమె చేతిలో ఓ టేప్‌రికార్డర్ వుంది.

స్టూడెంట్స్ అంతా ఆమె సునీల్ రూంలోకి వెళ్ళటం చూశారు. అంతా కిటికీలదగ్గర మూగేశారు. ఒకడి చేతిలో కెమెరా, మరొకటి చేతిలో టేప్‌రికార్డర్ రెడీగా వున్నాయి.

కెమెరా క్లిక్‌మనిపించే సమయం రాలేదు. సునీల్ ప్రీతికి శుభలేఖ చూపిస్తూ విచారంగా ముఖంపెట్టిఅంటున్నాడు. క్విక్‌గా టేప్‌రికార్డర్ ఆన్‌చేశారు.

"సారీ ప్రీతి! నాకు మేరేజ్ సెటిలయింది. ఇదుగో శుభలేఖ" సునీల్ అందిస్తూ అన్నాడు.

ప్రీతి ఓపిగ్గా శుభలేఖ చదివింది.

అవతల స్టూడెంట్స్‌లో క్షణక్షణానికి టెన్షన్ పెరిగిపోతున్నది. ప్రతి ఒక్కడూ నిశ్శబ్దంగా ప్రీతిని చూస్తున్నారు. పూపిరి



గట్టిగాతీస్తే ఏ సూపర్‌డైలాగ్ వినవడదో అని వూపిరికూడా గట్టిగా పీల్చడం మానేసారంతా. టేప్ తిరుగుతున్నది.

"హార్టీ కంగ్రాట్యులేషన్స్ సునీల్!" ప్రీతి నవ్వుముఖంతో అనేసరికి సునీల్ వెర్రిముఖం పెట్టాడు.

"ప్రీతీ! నాకు....నాకు పెళ్ళిజరుగుతోందంటే నీకు బాధగా లేదూ!".

"బాధా—వై?" నవ్వింది ప్రీతి. "నువ్వో ఇంటివాడివి అవుతుంటే నేను బాధపడ్తానా? ఛ! ఎలా అనగలిగావు సునీల్" ప్రీతి చిరుకోపంతో చూసింది.

"ప్రీతీ! ప్రీతి!" సునీల్ పాలిపోయిన వదనంతో పిలిచాడు.

"నేను మరో అమ్మాయి మెడలో తాళికట్టబోతుంటే నీకు....నీకు ఏమీ అనిపించడం లేదూ!"

"ఎందుకూ?" కనుబొమలు ఎగరేస్తూ అడిగింది.

"ప్రీతీ! నువ్వు నన్ను ప్రేమించలేదూ! నన్ను ఆరాధించలేదూ!" అతని గొంతులో ఆవేశం వుప్పొంగే సముద్రంలా వుంది.

పగలబడి నవ్వింది ప్రీతి. ఇంకా నవ్వుతోంది.

"యూ షటప్" పిచ్చిగా అరిచాడతను.

"ఫస్ట్ యూ" ప్రీతి కేర్‌లెస్‌గా అంది.

"ప్రీతీ" కత్తిపోటు తిన్నవాడిలా చూశాడు. విటారుగా చూసిందామె.

"నిన్ను ప్రేమిస్తున్నానా? నిన్ను ఆరాధిస్తున్నానా? వాటే ఫన్నీ జోక్" ఆమె కిలకిలా నవ్వింది.

"ప్రీతీ!" సునీల్‌కి తన చుట్టూవున్న ప్రదేశం గిరగిరా తిరిగి తున్నట్లనిపించింది. ఎదురుగావున్న ప్రీతికూడా తిరిగిపోతున్నట్లు కనిపించింది.

"మిస్టర్ సునీల్! నీచేత చాలా మంది అమ్మాయిలు వంచింపబడ్డారు. కాలేజీలో చాలా మంది అమ్మాయిలు నీవల్ల మోసగింపబడ్డారు. వాళ్ళకి నీమీద కసి. కక్ష. క్రౌర్యం వున్నాయి. నీ మనసుమీద తీవ్రమైన దెబ్బతియ్యాలని వాళ్ళందరికీ వుంది. అందుకు నన్ను వినియోగించారు. నీకోసం ప్రత్యేకంగా నేను కాలేజీలో చేరాల్సివచ్చింది. నీచేత ఈ డైలాగ్స్ ఇదుగో—ఈ టేప్‌రికార్డర్‌లో టేప్‌చేయించితే ఆరువేలు యిస్తామన్నారు". ప్రీతి అతని ముఖంలోకి సూటిగా చూసింది.

"సునీల్! నీ బుదులు విన్నాక నువ్వంటే నాకు అసహ్యంలాంటిది కలిగింది. కాలేజీలో చేరకముందే నీగురించి నాకు తెల్సు బట్-నీ అహంకారం అణగాలి. ప్రేమకి నిజమైన అర్థం నువ్వు తెలుసుకోవాలి. నువ్వు తెలుసుకోలేవు. అది నీతరంకాకపోయినా నేను చేసిన అవమానానికి నీ హృదయం బ్రద్దలు కావాలి. ఆ బీటల్లో.....ఆ బీటల్లో ఏంతెలుస్తుందో తెలుసా? ఆ భగవంతుడు ఆడదాన్ని నీలాంటి మగాడికి విలాస వస్తువుగా సృష్టించలేదని".

అనుమానం

"మనం ఒకరికొకరు సాయం చేసుకోవాలి. అదే మానవత్వం...." చెప్పుకు పోతున్నారు మాష్టారు.

"పరీక్షల్లో కూడా నా సార్" ఇంతలో వెనుక బెంచీలోంచి ఎవరో తమ ధర్మ సందేహాన్ని వెలిబుచ్చారు.

—కోటంరాజు విశాలి (తెనాలి)

ప్రీతి అసహ్యంగా చూసిందతన్ని.

"నువ్వు-నీ ఫ్రెండ్స్ అనుకొనివుంటారు నేను జీవితాంతం కుమిలికుమిలి ఏడుస్తానని, నిన్నుతప్ప మరో పురుషుణ్ని పెళ్లాడలేనని. మిసర్ సునీల్! నేను పందెం గెలవటంకోసం నా సాటి అమ్మాయిల కక్షతీర్చటంకోసం నిన్ను ప్రేమిస్తున్నట్లు నటించాను. నిజానికి నిన్ను ప్రేమించే దౌర్భాగ్యం ఇకముందు ఏ స్త్రీకి రాకూడదని కోరుకొంటున్నాను". ప్రీతి వినురుగా వెళ్ళబోతూ ఆగి వెనక్కి తిరిగింది.

"సునీల్! కల్లోకూడా నిన్ను ప్రేమిస్తున్నానని అనుకోకు. నువ్వంటే నాకు పరమ అసహ్యం. మైండిట్" అనేసి వెళ్ళిపోయింది ప్రీతి.

"డామిట్! కథ అడ్డం తిరిగింది". నరేన్ చేతిలో కెమెరాని కసిదీరా నేలకేసి కొట్టాడు.

సునీల్ మనసులో ఇలా అనుకొన్నాడు.

"యస్! కథ అడ్డం తిరిగింది. ఒకవేళ కథ అడ్డంతిరిగితే-అని ప్రశ్నించిన మిత్రబృందానికి తను ఏంచెప్పాడు-తన జీవితం ప్రీతికి అంకితం చేస్తానన్నాడు. ఇప్పుడేమయింది-కథ అడ్డం తిరిగింది. తను మోసగించిన అమ్మాయిల పుసురా ఇది!! తన హృదయం బ్రద్దలయింది. ఆ బీటల్లో తెల్సుకొన్న విజాలు మూడున్నాయి.

ఫస్ట్ స్త్రీ పురుషుడి విలాస వస్తువుకాదు. అనురాగాన్ని, హాలాహలాన్ని అందించగల శక్తిస్వరూపిణి, ప్రేమస్వరూపిణి.

సెకండ్ ప్రీతికి తనంటే అసహ్యం. తనని ఆమె ప్రేమించలేదు. పైగా తన్ని ప్రేమించే దౌర్భాగ్యం ఏస్త్రీకీ రాకూడదని అంది. కల్లోకూడా తన్ని ప్రేమిస్తున్నానని అనుకోవద్దంది.

థర్డ్ తను....తను ప్రీతిని....

కొత్తసామెత —సుందర్